ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది 26-07-2025 సమయం 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. మాల్దీవుల 60వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ 'గౌరవ అతిథి'గా ఈ రోజు హాజరయ్యారు.
2. 1999 కార్గిల్ యుద్ధంలో ప్రాణ త్యాగం చేసిన సైనిక అమర వీరులకు నివాళులర్పించేందుకు ఈరోజు దేశవ్యాప్తంగా కార్గిల్ విజయ్ దివస్‌ను జరుపుకుంటున్నారు.
3. భారత్ బ్రిటన్ దేశాలు ఇటీవల సంతకం చేసిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం FTA గేమ్ ఛేంజర్ అని కేంద్ర వాణిజ్య మంత్రి పియూష్ గోయల్ కొనియాడారు.
4. జాతీయ మానవ హక్కుల కమిషన్- NHRC ఈ నెల 28, 29 తేదిల్లో రెండు రోజుల పాటు మానవ హక్కులకు సంబంధించిన 109 కేసులపై హైదరాబాద్ లో బహిరంగ విచారణ నిర్వహిస్తుంది.

------------------------

**PM MODI-Maldives Independence Day**

మాల్దీవుల 60వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ 'గౌరవ అతిథి'గా ఈ రోజు హాజరయ్యారు. మాలేలోని రిపబ్లిక్ స్క్వేర్‌లో మాల్దీవుల స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ప్రారంభమయ్యాయి. ప్రధానమంత్రి మోదీ మాల్దీవుల అధ్యక్షుడు డాక్టర్ మొహమ్మద్ ముయిజులకు గౌరవ వందనం సమర్పించారు. అధ్యక్షుడు ముయిజు ప్రత్యేక ఆహ్వానం మేరకు ప్రధానమంత్రి మాల్దీవులకు అధికారిక పర్యటనలో ఉన్నారు.. అంతకుముందు మాల్దీవుల ఉపాధ్యక్షుడు హుస్సేన్ మొహమ్మద్ లతీఫ్ తో ప్రధానమంత్రి

నరేంద్ర మోదీ సమావేశమయ్యారు. మౌలిక సదుపాయాలు, సాంకేతికత, వాతావరణ మార్పు, ఇంధనంతో పాటు పలు  రంగాలపై దృష్టి సారించి, భారత్-మాల్దీవులు స్నేహానికి కీలకమైన అంశాల గురించి ఇరువురు నేతలు చర్చించారు. రెండు దేశాల మధ్య సన్నిహిత సహకారం ఇరుదేశాల ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూర్చిందని, రాబోయే కాలంలో ఈ భాగస్వామ్యాన్ని మరింతగా పెంచుకోవాలని ఇరు దేశాలు ఎదురుచూస్తున్నాయని ప్రధానమంత్రి మోదీ ఉద్ఘాటించారు. మరో ప్రత్యేక సమావేశంలో, ప్రధాన మంత్రి మోదీ మాల్దీవులు పార్లమెంట్ (పీపుల్స్ మజ్లిస్) స్పీకర్ అబ్దుల్ రహీం అబ్దుల్లాతో చర్చలు జరిపారు.  రెండు దేశాల పార్లమెంటుల మధ్య సన్నిహిత సంబంధంతో సహా  భారత్-మాల్దీవులు దీర్ఘకాల స్నేహం గురించి చర్చించారు.

**NSD**

---------------------------

**REV. DAY TN-PM VISIT**

కాగా మాల్దివుల పర్యటన ముగించుకుని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల పర్యటన నిమిత్తం ఈ సాయంత్రం తమిళనాడులోని టుటికోరిన్ చేరుకుంటారు. ఈ సాయంత్రం 7.45 గంటలకు ఆయన టుటికోరిన్ విమానాశ్రయం  నూతన టెర్మినల్ భవనాన్ని ప్రారంభిస్తారు. 4800 కోట్ల రూపాయల విలువైన వివిధ ప్రాజెక్టులకు ఆయన శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేస్తారు. అరియలూర్ జిల్లాలోని గంగైకొండ చోళపురం ఆలయంలో చోళ చక్రవర్తి రాజేంద్ర చోళ  ఆది తిరువతిరై ఉత్సవంలో ప్రధానమంత్రి పాల్గొంటారు. తూత్తుకుడిలోని పారిశ్రామిక వర్గాలు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న కొత్త విమానాశ్రయ టెర్మినల్ భవనం ప్రారంభోత్సవాన్ని స్వాగతించాయి, ఈ అభివృద్ధి ఈ ప్రాంత పారిశ్రామిక రంగానికి,  కార్గో నిర్వహణా సామర్థ్యాలకు గణనీయమైన ప్రోత్సాహాన్ని ఇస్తుందని ఆ వర్గాలు ముఖ్యంగా ప్రస్తావించా .

**NSD**

---------------------------

**FUR. REV PREZ-KARGIL DIWAS:**

1999 కార్గిల్ యుద్ధంలో ప్రాణ త్యాగం చేసిన సైనిక అమర వీరులకు నివాళులర్పించేందుకు ఈరోజు దేశవ్యాప్తంగా కార్గిల్ విజయ్ దివస్‌ను జరుపుకుంటున్నారు. ఆనాడు పాకిస్తాన్‌పై మన దేశం సాధించిన విజయానికి గుర్తుగా ఈరోజు 26వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్నారు. ఈ ఆపరేషన్ సమయంలో, భారత సాయుధ దళాలు జమ్మూ కాశ్మీర్‌లోని కార్గిల్ జిల్లాలో పాకిస్తాన్ సైనికులు, ఉగ్రవాదులు చొరబడిన భూభాగాలను తిరిగి స్వాధీనం చేసుకున్నాయి.

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్రమోది కార్గిల్ విజయ దినోత్సవం సందర్భంగా దేశం కోసం ప్రాణాలర్పించిన సైనికులకు నివాళి అర్పిస్తూ మన దేశ సాయుధ దళాల అసాధారణమైన సాహసం ధైర్యానికి గుర్తుగా ఈరోజుని తలుచుకోవాలని చెప్పారు. వారి అత్యున్నత త్యాగం అంకితభావం దేశ పౌరులకు శాశ్వతంగా స్ఫూర్తినిస్తాయని రాష్ట్రపతి పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ సందర్భంగా ఒక సందేశం ఇస్తూ అసామాన్యమైన ధైర్యం సాహసంతో భరతమాత బిడ్డలైన ఈ సైనికులు దేశ గౌరవాన్ని కాపాడేందుకు తమ ప్రాణాలను అంకితం చేశారని, మాతృభూమి కోసం రక్తం చిందించిన ఈ సుపుత్రులను దేశం ఎన్నటికీ మరువదని అన్నారు.

**NSD**

---------------------------

**GOYAL - FTA**

భారత్ బ్రిటన్ దేశాలు ఇటీవల సంతకం చేసిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (FTA) గేమ్ ఛేంజర్ అని కేంద్ర వాణిజ్య మంత్రి పియూష్ గోయల్ కొనియాడారు. ఈ వాణిజ్య ఒప్పందం ఇరుదేశాల ప్రధాన ప్రయోజనాలను కాపాడుతూ బహుళ రంగాలలో విస్తారమైన అవకాశాలను తెరుస్తుందని ఈరోజు న్యూఢిల్లీలో జరిగిన విలేకరుల సమావేశంలో గోయల్ అన్నారు.

FTAలో ప్రబల్ కాంట్రిబ్యూషన్ కన్వెన్షన్ ఒప్పందాన్ని చేర్చడాన్ని కూడా వాణిజ్య మంత్రి ప్రశంసించారు. భారత్ ఇప్పటివరకు సంతకం చేసిన అతిపెద్ద, అత్యంత సమగ్రమైన వాణిజ్య ఒప్పందంగా ఆయన దీనిని పేర్కొన్నారు - ఇది భారత్ ప్రపంచ వాణిజ్య భాగస్వామ్యాలకు కొత్త ప్రమాణాన్ని నెలకొల్పిందని, దీనిని ప్రధానమంత్రి మోదీ నాయకత్వ ఘనతగా తెలుపుతూ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

**SB – POYUSH GOYAL**

**NSD**

--------------------------

**BREAK**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని Updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ airnews_hyd ని ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel కి సబ్ స్క్రైబ్ చేయండి.

----------------------

## SANSAD RATNA

దేశ పార్లమెంట్లో తమ ఆదర్శవంతమైన వ్యవహార శైలికి గాను ఈరోజు న్యూఢిల్లీలో 17 మంది పార్లమెంటేరియన్లకు సంసద్ రత్న పురస్కారాలు 2025 ప్రదానం జరిగింది. పురస్కారాలు పొందిన పార్లమెంటేరియన్లలో బిజెపి నుండి రవి కిషన్ దినేష్ శర్మ, కాంగ్రెస్ నుండి వర్ష గైక్వాడ్, ఎన్సిపి-ఎస్పి నుండి సుప్రియా సులే శివసేన-యుబిటి నుండి అరవింద్ సావంత్ ఉన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజు, “ఈ పురస్కారం ఎంపీల అత్యుత్తమ ప్రవర్తనకు గుర్తింపని, అవార్డు పొందిన అందరు ఎంపీలను ఆయన అభినందించారు.

**BYTE-KIREN RIJIJU**

**NSD**

---------------------------

**NHRC**

జాతీయ మానవ హక్కుల కమిషన్- NHRC ఈ నెల 28, 29 తేదిల్లో హైదరాబాద్ లో బహిరంగ విచారణ నిర్వహిస్తుంది. మానవ హక్కుల ఉల్లంఘునలకు సంబంధించిన 109 కేసులను ఈ సందర్భంగా విచారించనున్నారు. జుబ్లీహిల్స్ లో మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో నిర్వహించే ఈ కార్యక్రమంలో NHRC చైర్మన్ జస్టిస్ వి. రామ సుబ్రహ్మణియన్, కమిషన్ సభ్యులు జస్టిస్ బిద్యుత్ రంజన్ సారంగి, విజయ భారతి సయని, జాతీయ మానవ హక్కుల కమీషన్ ప్రధాన కార్యదర్శి భరత్ లాల్ సహా పలువురు ఉన్నతాధికారులు పాల్గొంటారు. 29వ తేదిన పలు మానవ హక్కుల కేసులు, అవగాహనకు సంబంధించిన కేసుల విషయంలో రాష్ట్ర ఉన్నతాధికారులతో సమావేశం అవుతుంది.

**DESK**

--------------------

**NADA-WORKSHOP**

కేంద్ర యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ జాతీయ డోపింగ్ నిరోధక సంస్థ-నాడా ప్రపంచ డోపింగ్ నిరోధక సంస్థ-వాడా ఇంటెలిజెన్స్ అండ్ ఇన్వెస్టిగేషన్స్ వర్క్‌షాప్ రెండవ సంచికను నిర్వహించాయి. ఈ వర్క్ షాప్ జులై 21 నుండి 25 వరకు న్యూఢిల్లీలో జరిగింది. వాడా ఆధ్వర్యంలో ఇంటర్‌పోల్, స్పోర్ట్ ఇంటిగ్రిటీ ఆస్ట్రేలియా భాగస్వామ్యంతో నిర్వహించిన ఈ వర్క్‌షాప్‌లో జాతీయ డోపింగ్ నిరోధక సంస్థలు చట్ట అమలు సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. ఇందులో భారత్, మలేషియా, కంబోడియా, వియత్నాం, నేపాల్, మయన్మార్, భూటాన్, బంగ్లాదేశ్, బ్రూనై దారుస్సలాం ఫిలిప్పీన్స్ దేశాలు ఉన్నాయి. ఐదు రోజుల ఈ వర్క్‌షాప్‌లో, నిఘా కార్యకలాపాలు, దర్యాప్తు పద్ధతులు, గోప్య వనరుల నిర్వహణ, ఓపెన్-సోర్స్ ఇంటెలిజెన్స్ సేకరణ ప్రభావవంతమైన విశ్లేషణ, ఇంటర్వ్యూ పద్ధతులు వంటి కీలక అంశాలపై దీర్ఘంగా జరిగిన సమావేశాల్లో పలు దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు.

**NSD**

---------------------------

## MANN KI BAAT

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం రేపు ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారం అవుతుంది. ఇది ప్రతినెలా ప్రసారమయ్యే రేడియో కార్యక్రమంలో 124వ సంచిక. కాగా, ఈ కార్యక్రమం ఆకాశవాణి, దూరదర్శన్ మొత్తం నెట్వర్క్, AIR న్యూస్ వెబ్సైట్, కేంద్ర సమాచార, ప్రసార శాఖ YouTube ఛానెళ్లలో కూడా ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. హిందీ ప్రసంగం ముగిసిన వెంటనే తెలుగు అనువాదం ప్రసారం అవుతుంది.

**NSD**

---------------------------

## EVE CRICKET

మాంచెస్టర్‌లోని ఓల్డ్ ట్రాఫోర్డ్‌లో జరిగుతున్న ఆండర్సన్-టెండూల్కర్ ట్రోఫీ నాల్గవ టెస్ట్‌లో 4వ రోజు భారత్‌తో జరిగిన తొలి ఇన్నింగ్స్‌లో  ఇంగ్లాండ్ జట్టు  లంచ్ విరామ సమయానికి అన్ని వికెట్లు కోల్పోయి 669 పరుగులు చేసింది. దీంతో ఇంగ్లాండ్ జట్టు మొదటి ఇన్నింగ్స్ లో 311  పరుగుల ఆధిక్యంలో ఉంది.  అంతకుముందు, భారత్ జట్టు తమ మొదటి ఇన్నింగ్స్‌లో 358 పరుగులకు ఆలౌట్ అయింది. ప్రస్తుతం, భారత్ జట్టు ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-2 తేడాతో వెనుకబడి ఉంది. రెండవ ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత జట్టు కడపటి వార్తలందే సమయానికి 2 వికెట్లు కోల్పోయి 28 పరుగుల వద్ద ఆడుతుంది.

**NSD**

---------------------------

## CHESS WOMEN’S WORLD CUP

చదరంగంలో FIDE ఉమెన్స్ వరల్డ్ కప్ 2025 ఫైనల్ ఈరోజు జార్జియాలోని బటుమిలో కోనేరు హంపి,  మరో భారతీయురాలు దివ్య దేశ్‌ముఖ్ మధ్య ప్రారంభమైంది. ఇందులో విజయం

సాధించిన వారికి వచ్చే ఏడాది FIDE ఉమెన్స్ క్యాండిడేట్స్ టోర్నమెంట్‌లో చోటు దక్కుతుంది. అక్కడ విజేత ప్రపంచ ఛాంపియన్‌షిప్ టైటిల్ కోసం జు వెంజున్ తో తలపడతారు. కోనేరు హంపి   దివ్య దేశ్‌ముఖ్ ఇద్దరూ తమ చైనా ప్రత్యర్థులను ఓడించి టైటిల్ పోరుకు సిద్ధమై ఫైనల్‌కు చేరుకున్నారు. ఈ ప్రపంచ టోర్నమెంట్‌లో ప్రథమ ద్వితీయ, స్థానాలు రెండూ మన దేశానికే దక్కటం  భారత్ మహిళల చదరంగానికి ఇది ఒక చిరస్మరణీయ సందర్భం.

**NSD**

---------------------------

**CLOSING**

ఆకాశవాణి వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి రేపు ఉదయం 7 గంటల 05 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

-----------------------

**PM MODI-Maldives Independence Day**

Prime Minister Narendra Modi is the 'Guest of Honour' at the Maldives's 60th Independence Day celebrations in the capital, Malé. The Independence day Celebration of Maldives commences at republic square in Male. Guard of honour is given to Prime Minister Modi and President Dr. Mohamed Muizzu. Prime Minister is on a State visit to the Maldives at the special invitation of President Muizzu. Earler, Prime Minister Narendra Modi held a meeting with Maldives Vice President Hussain Mohamed Latheef today. The two leaders discussed the key pillars of the India-Maldives friendship, focusing on areas such as infrastructure, technology, climate change, energy, and more. Prime Minister Modi emphasized that the close collaboration between the two nations has greatly benefited their people, and both countries look forward to deepening their partnership in the years to come. In a separate meeting, Prime Minister Modi held discussions with Speaker of the People's Majlis (Maldives Parliament) Abdul Raheem Abdulla. They talked about the deep-rooted India-Maldives friendship, including the close relationship between their respective Parliaments. The

formation of the India-Maldives Parliamentary Friendship Group was welcomed as a positive step for bilateral ties. Prime Minister Modi also met with former President of Maldives, Mohamed Nasheed. Their discussion centered on the importance of Maldives as a valued pillar of India's 'Neighbourhood First' policy and Mahasagar vision. Prime Minister Modi assured that India will continue to support Maldives through capacity building and developmental cooperation. Prime Minister also held meeting with members of different political parties of the Maldives. He said that, The participation of leaders across the political spectrum underscores the bipartisan support for the strong and time-tested India-Maldives friendship.

**CHESS WOMEN'S WORLD CUP**

In Chess, the final of the FIDE Women's World Cup 2025 began today between Koneru Humpy and fellow Indian Divya Deshmukh in Batumi, Georgia. The all-Indian clash guarantees a spot in next year's FIDE Women's Candidates Tournament, where the winner will earn the right to challenge Ju Wenjun for the World Championship title. Both Koneru Humpy and Divya Deshmukh made it to the final by defeating their Chinese opponents to set up the title clash. This is a momentous occasion for women's chess in India, with both the winner and runner-up positions secured in a tournament of such global stature.

**EVE CRICKET**

In Cricket, hosts England were ......... for ........ in their first innings against India on Day 4 of the fourth Test of the Anderson-Tendulkar Trophy at Old Trafford in Manchester, when reports last came in. The Hosts were leading by ........ runs, a shortwhile ago. England's star batter Joe Root scored 150 runs off 248 balls to become the second highest run-getter in the history of Test cricket, surpassing Australian legend Ricky Ponting's tally of 13378 runs. The England stalwart now sits only behind India's Sachin Tendulkar with 15921 in the all-time Test run-makers list. Earlier, India were all out for 358 in their first innings. Currently, the Visitors are trailing 1-2 in the five-match series

**SANSAD RATNA**

Seventeen parliamentarians have been awarded Sansad Ratna Awards 2025 in New Delhi today for their exemplary performances. These parliamentarians include Ravi Kishan, and Dinesh Sharma from BJP, Varsha Gaikwad from Congress, Supriya Sule from NCP-SP and Arvind Sawant from Shivsena-UBT. Talking to the media on the occasion, Union Minister for Parliamentary Affairs Kiren Rijiju said, This award is the recognition of MPs outstanding performances. He also congratulated all the MPs who got this award today.

**BYTE-KIREN RIJIJU**

**GOYAL - FTA**

Union Commerce Minister Piyush Goyal has hailed the recently signed Free Trade Agreement (FTA) between India and the UK as a game changer. Addressing a press conference in New Delhi today, Mr Goyal said that the trade deal opens up vast opportunities across multiple sectors while safeguarded core interests. The Commerce Minister also lauded the the inclusion of the Prabal Contribution Convention Agreement in the FTA. He pointed it out as the biggest and most comprehensive trade agreement India has signed so far - setting a new benchmark for India’s global trade partnerships. He credited this to Prime Minister Modi’s leadership and said that his historic 4 thousand 78 days tenure as the Prime Minister showcases his popularity and trust with the people. Mr Goyal cited a recent report by a private international firm that highlighted Mr Modi as the most popular leader in the world with an approval rating of 75 percent.

**[ SB - Piyush Goyal ]**

During the press conference, Mr Goyal also remembered the valour of all the brave soldiers of the country. He remarked that this day reminds the people how every inch of Indian soil holds deep significance. He added that India continues its show of strength even today and given befitting reply against any threat to national unity and integrity.

**[ SB - Piyush Goyal ]**

**REV. DAY TN-PM VISIT**

Prime Minister Narendra Modi will arrive in Tuticorin this evening for a two day visit to Tamilnadu. He will inaugurate the new terminal building of Tuticorin airport around 7.45 in the evening. He will lay foundation stones and inaugurate various projects worth over 4800 Crores rupees. He will attend the Aadi Thiruvathirai festival of Chola emperor Rajendra Chola I at Gangaikonda Cholapuram temple in Ariyalur District. Industrial forums in Thoothukudi have welcomed the much awaited inauguration of the new airport terminal building, highlighting the development as a significant boost for the region's industrial sector and cargo handling capabilities .Pon venkatesh Secretary of the Indian Chamber of Commerce said that it will be a boost the export activities from Tuticorin. Dharmaraj, President, Tudisia said that the infrastructure development will increase trade activities from Tuticorin.

**NADA-WORKSHOP**

The Ministry of Youth Affairs and Sports and National Anti-Doping Agency-NADA hosted the second edition of World Anti-Doping Agency- WADA Intelligence and Investigations Workshop. The workshop was held from 21st to 25 July in New Delhi. The workshop, organized under the aegis of WADA and in partnership with INTERPOL and Sport Integrity Australia, was attended by representatives from National Anti- Doping Organizations and law enforcement agencies. It included countries like India, Malaysia, Cambodia, Vietnam, Nepal, Myanmar, Bhutan, Bangladesh, Brunei Darussalam, and Philippines. Over the five-day workshop, participants took part in in-depth sessions covering key areas such as intelligence operations, investigative methodologies, managing confidential sources, open-source intelligence gathering, and effective analysis and interviewing techniques. The discussions brought into focus the growing need for intelligence-led, collaborative efforts to protect athletes and preserve the values of fair and clean competition.